క్లుప్తంగా

ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించొద్దు

కోదాడరూరల్ : పండ్ల వ్యాపారస్తులు ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా వ్యాపారం చేసుకోవాలని పట్టణ సీఐ ఆంజనేయులు సూచించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐను పండ్ల వ్యాపారస్తుల సంఘం అధ్యక్షుడు ఎస్‌కే. నయీం ఆధ్వర్యంలో ఆ సంఘం సభ్యులు శుక్రవారం కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవన్నారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా వ్యాపారాలు చేసుకుంటామని వారు సీఐకి తెలిపారు.

పేదలకు బియ్యం అందజేత



బియ్యం అందజేస్తున్న ఓజో ఫౌండేషన్ సభ్యులు

గరిడేపల్లి : మండలంలోని గడ్డిపల్లిలో ధీరావత్ సుజాత, పాల్వాయి కమలమ్మ, నందిపాటి ఎల్లమ్మ, మిడిసినముట్లు శిరీష కుటుంబాలకు ఓజో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ ఫౌండేషన్ ఇన్‌చార్జ్ కుక్కల వెంకన్న బియ్యం అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మన్నెం వేణు, సందీప్, అంజి, సైదులు, మధు, బాషా, వేణు, హర్ష, సాయి, గోపి, నాగేంద్రబాబు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



చిన్నారులకు నివేదిక కార్డులు పంపిణీ చేస్తున్న సర్పంచ్, కార్యదర్శి

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం సెక్టార్ గాంధీనగర్‌తండాలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రీ స్కూల్ విద్యార్థులకు అభివృద్ధి పరిశీలన నివేదిక కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాణోతు అరుణశ్రీను, పంచాయతీ కార్యదర్శి అనిత, అంగన్‌వాడీ టీచర్ పద్మ, ఆయా బాలమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు, బాలింతలు పాల్గొన్నారు.

కౌలు ఖరారు

మునగాల : మండలంలోని మాధవరంలో గల శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయానికి చెందిన 29.5 ఎకరాల భూములకు కౌలు వేలం పాటలో శుక్రవారం రైతులు సర్దుబాటు చేసుకున్నారు. శుక్రవారం ఆలయ ఆవరణలో వేలంపాట నిర్వహించేందుకు సమాయత్తమవుతుండగా గతంలో దేవాలయ భూములను సాగు చేసిన రైతులు ఈ ఒక్క సంవత్సరం వేలంపాట రద్దు చేసి తమకే కేటాయించాలని కోరడంతో వారికే అవకాశం కల్పించారు. కాగా ఎకరాకు రూ.5,500లు కౌలు ఇచ్చేవిధంగా ఖరారు చేసినట్లు దేవాదాయ శాఖ ఈఓ తుమ్మల వెంకటచలపతి తెలిపారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, రైతులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానం



నాగేశ్వరరావు నేత్రాలు దానం చేస్తున్న కుటుంబసభ్యులు

కోదాడఅర్బన్ : పట్టణంలోని నయానగర్‌కు చెందిన కనమర్లపూడి నాగేశ్వరరావు గురువారం నివాసంలో మృతి చెందారు. దీంతో ఆయన నేత్రాలను కుటుంబసభ్యుల అనుమతితో కోదాడ వాసవి క్లబ్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సేకరించి ఖమ్మం నేత్ర నిధికి అందించినట్లు వాసవి క్లబ్ కోదాడ అధ్యక్షుడు ఇమ్మడి సతీష్, ఐపీసీ విజయ భాస్కర్, ఐపీసీ చల్లా విజయశేఖర్ తెలిపారు. నాగేశ్వరరావు కుటుంబసభ్యులు, వాసవీక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

హుజూర్‌నగర్ : తమ నాలుగేళ్ల ప్రొబెషనరీ పీరియడ్ పూర్తయినందున తమను రెగ్యులరైజ్ చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కోరారు. ఈమేరకు శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలను విన్నవించి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

తేమ లేకుండా తీసుకురావాలి



ధాన్యం కొనుగోళ్లను పరిశీలిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు

కోదాడరూరల్ : రైతులు కొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకురావాలని ఎర్రవరం పీఏసీఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం స్థానిక కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. ధాన్యంలో తాలు, తేమశాతం లేకుండా చూసుకుంటేనే మద్దతు ధర లభిస్తుందని, మిల్లర్లు కొర్రీలు పెట్టకుండా దిగుమతి చేసుకుంటారని అన్నారు. కార్యక్రమంలో సీఈఓ హుస్సేన్, సంఘం సిబ్బంది ఉన్నారు.

దిగుబడి తగ్గినా ధర ఆశాజనకంగానే..

- రెండు వేల ఎకరాల్లో నిమ్మ సాగు
- చీడపీడల ప్రభావంతో తగ్గిన దిగుబడి
- రూ. 60- 70 పలుకుతున్న కిలో నిమ్మకాయల ధర
- ఇతర రాష్ట్రాలకు సైతం ఎగుమతి



చెన్నకేశ్వాపురంలో నిమ్మ తోట



నడిగూడెంలో నిమ్మను గ్రేడింగ్ చేస్తున్న కూలీలు

నడిగూడెం : ప్రస్తుత వేసవిలో నిమ్మకు బాగా డిమాండ్ పెరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా నిమ్మకు ఈ ఏడాది అధిక ధర పలుకుతుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా నడిగూడెం మండల కేంద్రంతో పాటు, చెన్నకేశ్వాపురం, కరివిరాల, వెంకట్రాంపురం, వేణుగోపాలపురం, కాగితరామచంద్రాపురం, నారాయణపురం, బృందావనపురం, రత్నవరం, ఎకలాస్‌ఖాన్‌పేట, శ్రీరంగాపురం తదితర గ్రామాలలో దాదాపు రెండు వేల ఎకరాలలో నిమ్మ సాగు చేశారు. ఈ ఏడాది వాతావరణం ప్రభావంతో పాటు, అధికంగా చీడ, పీడలు ఆశించడంతో పంట దిగుబడి కొంతమేర తగ్గింది. అయినా రైతులు ఎప్పటికప్పుడు వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి సస్యరక్షణ చర్యలు పాటిస్తూ తోటలను కాపాడుకుంటున్నారు. ప్రస్తుత సీజన్‌లో ఒక ఎకరానికి 40 నుంచి 50 టిక్కీల దిగుబడి వస్తుందని రైతులు చెబుతున్నారు.

ఇతర రాష్ట్రాలకు ఎగుమతి..

మండలంలో సాగయ్యే నిమ్మ కాయలకు ఉత్తర భారతదేశాన భలే డిమాండ్ ఉంది. మండలంలో సాగయ్యే నిమ్మ పంటను నడిగూడెం, కరివిరాలలో ఉన్న నిమ్మ మార్కెట్‌లలో రైతులు విక్రయిస్తున్నారు. కొందరు రైతులు హైదరాబాద్ మార్కెట్‌కు తరలిస్తున్నారు. నడిగూడెం, కరివిరాల మార్కెట్‌లలో నిమ్మ కాయలను గ్రేడింగ్ చేసి నాణ్యమైన కాయలను దేశ రాజధాని ఢిల్లీ, కలకత్తా, ఆగ్రా, రాజస్థాన్, తదితర ప్రాంతాలకు రవాణ చేస్తున్నారు. ప్రస్తుతం స్థానిక మార్కెట్‌లో కిలో నిమ్మ కాయ రూ.60- 70లు ధర పలుకుతోంది.

కూలీలకు ఉపాధి..

ప్రస్తుతం నిమ్మకాయలు తెంచేందుకు, మార్కెట్‌లలో నిమ్మ కాయలను గ్రేడింగ్ చేసేందుకు అనేక మంది కూలీలకు గత నెల రోజులుగా నిత్యం పని దొరుకుతోంది. దీంతో కూలీలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

'డబుల్' ఇళ్లకు లబ్ధిదారుల ఎంపిక



డ్రా పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేస్తున్న ఆర్డీఓ కిషోర్‌కుమార్, నాయకులు

చిలుకూరు : మండలంలోని బేతవోలు గ్రామంలో నిర్మించిన 60 డబుల్ బెడ్ రూం ఇళ్లకు శుక్రవారం కోదాడ లారీ అసోసియేషన్ కార్యాలయంలో ఆర్డీఓ కిషోర్‌కుమార్ డ్రా పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేశారు. గతంలో గ్రామ సభలు నిర్వహించి 60 ఇళ్లకుగాను 72 మంది అర్హులుగా గుర్తించారు. వీరిలో రామాపురంనకు చెందిన కుక్కల పుష్పమ్మకు కలెక్టర్ ఇచ్చిన జీఓ ప్రకారం ఒక ఇల్లు కేటాయించారు. మిగిలిన 59 ఇళ్లలో రిజర్వేషన్ ప్రకారం 29 ఇళ్లను ఎస్సీలకు, 30 ఇళ్లను బీసీ, ఇతర కులాలకు చెందిన వారికి కేటాయించారు. జాబితాలో పేరు ఉండి ఇల్లు రాని 12 మంది నిరాశ చెందారు. డ్రా పద్ధతిలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగినట్లు ఆర్డీఓ తెలిపారు. కాగా ఇళ్ల కేటాయింపు కార్యక్రమానికి ఎంపీపీ బండ్ల ప్రశాంతీకోటయ్య, జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషానాగేంద్రబాబు, సర్పంచ్ వట్టికూటి చంద్రకళనాగయ్య, ఎంపీటీసీలు వట్టికూటి ధనమూర్తి, నెమ్మాది సైదాబాబులు హాజరు కాలేదు. అర్హత ఉన్న వారిని పక్కన పెట్టి అనర్హులకు ఇళ్లు కేటాయించారని వారు ఆరోపించారు. కాగా ఇళ్ల కేటాయింపులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోదాడ రూరల్ సీఐ నాగదుర్గాప్రసాద్, చిలుకూరు ఎస్ఐ చల్లా శ్రీనివాస్‌యాదవ్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు జానిమియా, కోదాడ, చిలుకూరు తహసీల్దార్లు శ్రీనివాస్‌శర్మ, రాజేశ్వరి, ఎంపీడీఓ ఈదయ్య, పంచాయతీ రాజ్ డీఈ సతీష్‌బాబు, డీఎస్‌ఓ రామారావు, ఏఎస్‌ఓ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్ఐ మంత్రిప్రగఢ సీతయ్య, కలెక్టర్ కార్యాలయం సిబ్బంది అబ్దుల్లా, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాసమస్యలను పట్టించుకోని అధికారులు

మోతె : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ముప్పాని ఆశ అధ్యక్షతన శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో తాగు నీరు లేక, మిషన్ భగీరథ నీరు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అయినా సంబంధిత అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజాప్రతినిధులు ఎంపీపీకి విన్నవించారు. రాఘవాపురంలో గత నాలుగు సంవత్సరాల నుంచి విద్యుత్ సమస్య పరిష్కారం కావడం లేదని సర్పంచ్ గుండాల గంగులు విద్యుత్ అధికారులను నిలదీశారు. ప్రతి సర్వసభ్య సమావేశంలో విద్యుత్ సమస్యపై ఎంపీపీకి విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రాఘవాపురంలో ఇంకా ధాన్యం కొనుగోలు కేంద్రం ఎందుకు ఏర్పాటు చేయలేదని సర్పంచ్, ఎంపీటీసీ మద్ది మధుసుదన్‌రెడ్డి వ్యవసాయాధికారులను ప్రశ్నించడంతో త్వరలో ఏర్పాటు చేయిస్తామని వారు సమాధానం చెప్పారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో ఎండలు తీవ్రంగా ఉన్నందున ఉపాధి హామీ కూలీలు ఉదయం పది గంటల వరకు పనులు ముగించుకొని ఇళ్లకు చేరాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పుల్లారావు, ఎంపీడీఓ వెంకటాచారి, తహసీల్దార్ యాదగిరి, సిరికొండ పీఏసీఎస్ చైర్మన్ కొండపల్లి వెంకటరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

రంజాన్ ప్రార్థనలకు ఏర్పాట్లు పూర్తి

హుజూర్‌నగర్ : పట్టణంలోని లింగగిరి రోడ్డులో గల ఈద్గాలో రంజాన్ ప్రార్థనలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఈద్గా కమిటీ చైర్మన్ నసీరుద్దీన్ తెలిపారు. శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి ఈద్గాలో నమాజ్ చేసే ప్రాంతాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈద్గాకు వచ్చే వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, టెంట్ సౌకర్యం ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో అబ్దుల్ రహీం, మన్సూర్‌అలీ, సైదా, జానీపాష, మోయిన్, రహీం, అలీ తదితరులు పాల్గొన్నారు.

కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు



హుజూర్‌నగర్‌రూరల్ : ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ, సర్పంచ్



కోదాడరూరల్ : రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్న ఎంపీపీ కవిత



మఠంపల్లిలో ముస్లింలకు రంజాన్ కానుకలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, సర్పంచ్

హుజూర్‌నగర్‌రూరల్ : సీఎం కేసీఆర్ పాలనలో అన్ని మతాలకు సమన్యాయం జరుగుతుందని, కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అమరవరంలో ముస్లింలకు రంజాన్ తోఫాను సర్పంచ్ గుజ్జుల సుజాతతో కలిసి పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉస్తెల లింగారెడ్డి, కామిశెట్టి వెంకటేశ్వర్లు, గుజ్జుల అంజిరెడ్డి, మట్టారెడ్డి, వరలక్ష్మి, కవిత, లింగారెడ్డి, నాగరాజు, సుధీర్‌రెడ్డి, మజీద్, సలీం, అబ్దుల్, ఖాసీం, సైదా, ముస్లిం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతకు నిదర్శనం రంజాన్

కోదాడరూరల్ : హిందూ ముస్లింల ఐక్యతకు రంజాన్ పండుగ నిదర్శనమని ఎంపీపీ చింత కవితారాధారెడ్డి అన్నారు. మండల పరిధిలోని గుడిబండలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం 250 కుటుంబాలకు ఆమె సొంత ఖర్చులతో రంజాన్ తోఫాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆనందోత్సాహాలతో రంజాన్ పండుగను నిర్వహించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎండీ.సలీం, ఆత్కూరిశేషు, గుండు సురేష్, షేక్.రఫి, మౌలానా, రఫి, బాబిన్, శంషుద్దీన్, గౌసుద్దీన్ తదితరులు ఉన్నారు.

ముస్లింలకు రంజాన్ కానుకల పంపిణీ

మఠంపల్లి : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో రంజాన్ పండుగను పురస్కరించుకుని ప్రభుత్వం అందించిన రంజాన్ కానుకల (తోఫా)ను ఎంపీపీ పార్వతీకొండానాయక్, సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డిలు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 202 మంది ముస్లింలకు రంజాన్ తోఫాలను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తాహసీల్దార్ సాయాగౌడ్, ఎంపీడీఓ జానకిరాములు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఘనంగా స్వామివారి 16 రోజుల పండుగ



పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ చైర్మన్, ధర్మకర్తలు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాల స్వామి దేవాలయంలో స్వామి అమ్మవార్ల కల్యాణం 16 రోజుల పండుగను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివార్లకు ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, అభిషేకం, సహస్రకుంకుమార్చన, బంగారు పుష్పాలతో అభిషేకం, అష్టోత్తరం, శతనామావళి, బొడ్డు బండపై పాలిక పూజ తదనంతరం షోడశ ఉపచార పూజలు, ఆరగింపు, మంగళాశాసనం, తీర్థప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గండు సైదులు, ఈఓ ఎంపీ లక్ష్మణరావు, ధర్మకర్తలు సురభి కుషల్, అంజయ్య, అంజమ్మ, కిరణ్‌గౌడ్, ఉపేందర్, అర్చకులు హరీష్‌కుమార్‌చార్యులు, మనోహరాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు



కోదాడరూరల్ : పండ్లు పంపిణీ చేస్తున్న సైదేశ్వరరావు



హుజూర్‌నగర్ : ఉస్మానియా మసీదులో..

కోదాడరూరల్ : మండల పరిధిలోని రెడ్లకుంటలో సర్పంచ్ సాధినేని లీలా అప్పారావు ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మల్లెల పుల్లయ్య, బ్రహ్మయ్య, జగన్, ముత్తయ్య, ముస్లిం పెద్దలు ఉన్నారు.

సైదేశ్వరరావు ఆధ్వర్యంలో..

టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పట్టణంలోని పెద్ద మజీద్ వద్ద ఇఫ్తార్ విందులో పండ్లు, స్వీట్స్, డ్రై ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభిన్న మతాల కలయిక భారతదేశ గొప్పతనమని అన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఉప్పగండ్ల శ్రీనివాసరావు, ఉన్నం హనుమంతరావు, పిడతల శ్రీనివాసరావు, సహదేవ్, జోర్డాన్, చాంద్‌పాషా, శేఖర్, ప్రసాద్, రమేష్ ఉన్నారు.

ఉస్మానియా మసీదులో..

హుజూర్‌నగర్ : పట్టణంలోని ఉస్మానియా మసీదులో శుక్రవారం పట్టణానికి చెందిన ముక్కలపల్లి నర్సింహరావు ముస్లింలకు ఇఫ్తార్‌విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కౌన్సిలర్ ముక్కలపల్లి రాంగోపి, ముస్లిం మత పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

నడిగూడెం : మండల పరిధిలోని సిరిపురంలో రంజాన్ మాసం సందర్భంగా శుక్రవారం రాత్రి ఆ గ్రామ సర్పంచ్ మొక్క లక్ష్మీవీణ ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. గ్రామ పెద్దలు మొక్క భిక్షపతి, ముస్లిం, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేసేందుకు కుట్ర



పానుగోడులో ఇంటింటికీ సీపీఐ కార్యక్రమంలో పాల్గొన్న గన్నా చంద్రశేఖర్, నాయకులు

గరిడేపల్లి : ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసి ఆదానీ, అంబానీలకు కట్టబెట్టేందుకు బీజేపీ ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ ఆరోపించారు. శుక్రవారం మండలంలోని పానుగోడు గ్రామంలో నిర్వహించిన ఇంటింటికీ సీపీఐ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలోని అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో కొంగు బంగారమైన సింగరేణిని కూడా ప్రైవేటీకరణ చేయాలని మోదీ ఆలోచిస్తున్నారని, ఈ కుట్రలను తిప్పికొట్టేందుకు యువత సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్, పోకల వెంకటేశ్వర్లు, త్రిపురం సుధాకర్‌రెడ్డి, కనకయ్య, ఆంజనేయులు, తిరుపతయ్య, భిక్షం తదితరులు ఉన్నారు.

చర్చనీయాంశంగా ఫోన్ వ్యవహారం

- చైర్‌పర్సన్ పీఏపై కేసు నమోదు
- మరో నలుగురు నాయకులకు నోటీసులు

కోదాడ : కోదాడ బీఆర్‌ఎస్ పార్టీలో ఫోన్ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. బీఆర్‌ఎస్ కోదాడ పట్టణ అధ్యక్షుడు అదే పార్టీకి చెందిన మున్సిపల్ చైర్‌పర్సన్ పీఏపై అనంతగిరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు అతనిపై ఐపీసీ సెక్షన్ 120 బీ కింద కేసు నమోదు చేయడంతో పాటు అదే పార్టీకి చెందిన నలుగురు నేతలకు 41ఏ సీఆర్‌పీసీ నోటీసులు జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది. వివరాలు.. ఈ నెల 16న కోదాడ సమీపంలోని దుర్గాపురంలో బీఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ పీఏ పృథ్వీ హాజరై ఫొటోలు తీస్తుండగా కొందరు బీఆర్‌ఎస్ నాయకులు అతన్ని అడ్డుకొని ఫోన్ లాక్కున్నారు. అతను కొంత మందితో కలిసి కార్యక్రమాన్ని అభాసుపాలు చేయడానికి కుట్రపూరితంగా వ్యవహరించాడని, కార్యకర్తలు భోజనాలకు వెళ్లిన సమయంలో ఖాళీ కుర్చీల ఫొటోలు తీసి కొంత మందికి షేర్ చేశాడని బీఆర్‌ఎస్ నేతలు ఆరోపిస్తూ అతన్ని పోలీసులకు అప్పగించారు. కాగా మున్సిపల్ చైర్‌పర్సన్ పీఏను కోదాడ రూరల్ సీఐ ఆత్మీయ సమ్మేళనం జరిగిన రోజే అదుపులోకి తీసుకొని విచారించినట్లు సమాచారం. అయితే ఆత్మీయ సమ్మేళనంలో దించిన ఫొటోలను పృథ్వీ అతని ఫోన్ నుంచి చైర్‌పర్సన్ భర్త లక్ష్మీనారాయణకు, 30వ వార్డు కౌన్సిలర్ పెండెం వెంకటేశ్వర్లుకు, 31వార్డు కౌన్సిలర్ భర్త తిపిరిశెట్టి రాజుకు, 12వ వార్డు కౌన్సిలర్ భర్త గుండపనేని నాగేశ్వరరావులకు పంపినట్లు పోలీసులు గుర్తించి వారిని విచారించడానికి వారికి 41ఏ సీఆర్‌పీసీ నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది.

సైన్స్ పరికరాలతో విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

- జెడ్పీ సీఈఓ సురేష్



ఉపాధ్యాయులకు సైన్స్ పరికరాలు అందజేస్తున్న జెడ్పీ సీఈఓ సురేష్

నేరేడుచర్ల : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు సైన్స్ పరికరాల ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని జిల్లా పరిషత్ సీఈఓ సురేష్ అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నేరేడుచర్ల, దాచారం, చింతకుంట్ల ప్రభుత్వ పాఠశాలలకు 15వ ఆర్థిక సంఘం నిధుల కింద రూ. 3 లక్షల విలువ గల సైన్స్ పరికరాలను అందజేసి మాట్లాడారు. ప్రభుత్వం మన బడి- మన ఊరు పథకంతో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా తయారు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ లకుమళ్ల జ్యోతిభిక్షం, జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, వైస్ చైర్మన్ చల్లా శ్రీలతారెడ్డి, ఎంపీడీఓ శంకరయ్య, ఎంఈఓ ఛత్రునాయక్, కౌన్సిలర్ బాషా, ప్రధానోపాధ్యాయులు జానయ్య, పరమేష్, శ్రీనివాస్, ఎస్ఎంసీ చైర్మన్లు తదితరులు ఉన్నారు.

మొక్కల పెంపకంపై అలసత్వం వహిస్తే చర్యలు

- ఏపీడీ పెంటయ్య



మఠంపల్లి : చౌటపల్లి నర్సరీలో మొక్కలను పరిశీలిస్తున్న ఏపీడీ పెంటయ్య

మఠంపల్లి : ప్రభుత్వం 9వ విడత నిర్వహించనున్న హరితహారంలో నాటేందుకు నర్సరీలలో పెంచుతున్న మొక్కల పెంపకంపై అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఏపీడీ డాక్టర్.పెంటయ్య అన్నారు. శుక్రవారం చౌటపల్లి, మఠంపల్లి, బక్కమంతులగూడెం గ్రామాల పరిధిలోని నర్సరీలను, ఉపాధి హామీ పనులను పరిశీలించి మాట్లాడారు. నర్సరీలలో పెంచాల్సిన మొక్కలను పూర్తిస్థాయిలో పెంచటం లేదని, ఉపాధి హామీ పనుల నిర్వహణలో అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేగాక మస్టర్లలో ఎక్కువమంది కూలీలు హాజరైనట్లుగా చూపించి పనులలో మాత్రం తక్కువమంది కూలీలతో చేయిస్తున్నారన్నారు. అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. ఆయన వెంట ఎంపీడీఓ జానకిరాములు, ఏపీఓ ఉమ, ఈసీ సందీప్, టీఏలు, పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్ఏలు, తదితరులున్నారు.

కోదాడరూరల్ : హరితహారంలో నాటే మొక్కల పెంపకంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఏపీడీ డాక్టర్ పెంటయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గుడిబండలో గల నర్సరీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. నర్సరీల్లో 11 వేల మొక్కలకు గానూ 90 శాతమే ఉన్నాయని, అందులో చాలావరకు మొలక దశలోనే ఉన్నాయని, మొక్కల పేర్లతో సూచిక బోర్డులు లేవని, రిజిస్టర్ నిర్వహణ లేదని గుర్తించి ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఉపాధిహామీ పనుల్లో రోజుకు 200 మంది కూలీలకు పని కల్పించాలని, పనిచేసే చోట నీడ, తాగునీటి వసతిని ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఎంపీడీఓ విజయశ్రీ, ఎంపీఓ తుమ్మల నాగేశ్వరరావు, ఏపీఓ తానియా, ఈసీ నాగేశ్వరరావు, టీఏ సతీష్, కారద్యర్శి ఫాతిమా ఉన్నారు.

ఉపాధి హామీ పనులు కల్పించాలి

మేళ్లచెరువు : ప్రజలకు ఉపాధి హామీ పనులు కల్పించాలని అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి డాక్టర్ పెంటయ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలోని నర్సరీని తనిఖీ చేసి మాట్లాడారు. ఆయన వెంట ఏపీఓ శైలజ, ఈసీ సందీప్‌రెడ్డి, టీఏ రాంబాబు తదితరులున్నారు.

'కార్పొరేట్'కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



మాధవరంలో మన ఊరు- మన బడి అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్లయ్య

మునగాల : రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తున్నట్లు కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ తెలిపారు. మండలంలోని మాధవరంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో మన ఊరు- మన బడిలో భాగంగా రూ.36.69 లక్షలతో పూర్తైన అభివృద్ధి పనులను ఆయన శుక్రవారం ప్రారంభించి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో బోధించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎలక బిందు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, స్థానిక సర్పంచ్ నంద్యాల విజయలక్ష్మి, విద్యా కమిటీ చైర్మన్ సరిత, ప్రధానోపాధ్యాయుడు నవీన్, మండల నాయకులు సుంకర అజయ్‌కుమార్, ఎలక వెంకటరెడ్డి, కందిబండ సత్యనారాయణ, నల్లపాటి శ్రీనివాస్, ప్రదీప్, షేక్ సైదా, ఎలక కవిత, మణికంఠకుమార్, వెంకన్న పాల్గొన్నారు.

శాంతి, సామరస్యాలకు తెలంగాణ దిక్సూచి

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



హుజూర్‌నగర్ : కిష్టాపురంలో బాప్టిస్ట్ మందిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి



మఠంపల్లి : పెదవీడులో ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి, ముస్లింలు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : శాంతి, సామరస్యాలకు తెలంగాణ దిక్సూచిగా నిలిచిందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం చింతలపాలెం మండలం క్రిష్టాపురంలో తెలుగు బాప్టిస్ట్ నూతన మందిరం ప్రారంభం, ప్రతిష్ఠారాధనకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం శాంతి సామరస్యం, సర్వ మతాల సమ్మేళనానికి దిక్సూచిగా నిలిచిందని దీనికి కారణం సీఎం కేసీఆర్ పరిపాలన అని అన్నారు. ఏసుక్రీస్తు మహోన్నత క్షమాగుణ సంపన్నుడన్నారు. క్రీస్తు బోధనలు అనుసరణీయమని తెలిపారు. తొలుత ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పాస్టర్ ప్రభుదాసు, ఎమ్మెల్యే సతీమణి రజిత, జెడ్పీటీసీ చంద్రకళ, ఎంపీటీసీ సైదిరెడ్డి, క్రైస్తవ మత పెద్దలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సహర్ విందులో పాల్గొన్న శానంపూడి

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ మున్సిపల్ కౌన్సిలర్ ఆస్మా నజీర్ ఇంట్లో శుక్రవారం నిర్వహించిన సహర్ విందులో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం వారితో కలిసి సహర్ విందు ఆరగించారు.

ముస్లింల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

మఠంపల్లి : బీఆర్‌ఎస్ ప్రభుత్వం ముస్లింల అభివృద్ధికి కృషి చేస్తుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండలంలోని పెదవీడులో రంజాన్ పండుగను పురస్కరించుకుని శుక్రవారం స్థానికంగా ముస్లింలు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మన్నెం శ్రీనివాసరెడ్డి, సయ్యద్ బీబీకుతుబ్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐరుగు పిచ్చయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి, ముస్లింలు, తదితరులు పాల్గొన్నారు.

అంధత్వ రహిత రాష్ట్రమే కేసీఆర్ లక్ష్యం



నేరేడుచర్ల : మేడారంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



మఠంపల్లి : సుల్తాన్‌పూర్‌తండాలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ పార్వతి

కోదాడరూరల్ : అంధత్వ రహిత రాష్ట్రమే సీఎం కేసీఆర్ లక్ష్యమని ఎంపీపీ చింత కవితారాధారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రెడ్లకుంటలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. అవసరమైన వారికి మందులు, కళ్లద్దాలు అందజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ సాధినేని లీలాఅప్పారావు, వైస్ ఎంపీపీ మల్లెల రాణీబ్రహ్మయ్య, మల్లెల పుల్లయ్య, జగన్, చిర్రా ముత్తయ్య, కునుగుంట్ల రవి, ఎంపీడీఓ విజయశ్రీ, ఎంపీఓ తుమ్మల నాగేశ్వరరావు, కార్యదర్శి నాగలక్ష్మి, వైద్య సిబ్బంది ఉన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

నేరేడుచర్ల : కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ లకుమళ్ల జ్యోతిభిక్షం, జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని మేడారం గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. పేదల కంటి సమస్యలను తొలగించడం కోసమే సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, జిల్లా మలేరియా అధికారిని సాహితి, సర్పంచ్ స్వాతి, ఎంపీటీసీ రాజేష్, వైద్యాధికారి అఖిల్, నాయకులు గిరి, లక్ష్మీనారాయణ, ఉస్మాన్, పెరుమయ్య, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

మఠంపల్లి : మండలంలోని సుల్తాన్‌పూర్‌తండాలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని శుక్రవారం ఎంపీపీ పార్వతీకొండానాయక్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత మందులు, కళ్లద్దాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మామిడి జానకిరాములు, ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.